RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER



ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక :228- పేజీలు :8 వెల:రూ:3 - ఆదివారం 14, జనవరి 2024

## అధికారమే లక్ష్యంగా

## వైసీపీ సరికొత్త కార్యాచరణ..



అమరావతి - వాస్తవ తెలంగాణ : గెలుపే లక్ష్యంగా రీజనల్ సమావేశాల్లో క్యాడర్‌కు దిశా నిర్దేశం చేయనున్నారు సీఎం జగన్. ఈ నెల 25న భీమిలిలో తొలి రీజినల్ క్యాడర్ సమావేశం నిర్వహిస్తారు. ఇప్పటికే అసెంబ్లీ, లోక్‌సభకు సంబంధించి 59 సెగ్మెంట్లకు ఇంచార్జ్‌లను ప్రకటించింది. గెలుపే లక్ష్యంగా మార్పులు తెరపైకి వచ్చాయి. వైసీపీ హైకమాండ్ ఆదేశాల మేరకు ఆయా నియోజకవర్గాల్లో కొత్త ఇంచార్జ్‌ల పరిచయ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నానికి కార్పొరేటర్లను పరిచయం చేశారు వెల్లంపల్లి. ఉదయభాను,అవినాష్, రుహుల్లా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విజయవాడ సెంట్రల్ అభ్యర్థిగా నియమితులైన వెల్లంపల్లి కూడా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సిట్టింగ్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు హాజరుకాలేదు. సెంట్రల్ ఇన్‌ఛార్జ్‌గా వెల్లంపల్లిని నియమించడంపై మల్లాది అసంతృప్తిగా వున్నారా? వెల్లంపల్లికి సహకరించాలని..అధిష్ఠానం చెప్పినా సరే మల్లాది గైర్హాజరు కావడం చర్చగా మారింది. విజయవాడలో ఇతర నేతలను కూడా ఆయన కలవలేదు. వెల్లంపల్లి, కేశినేని నాని భేటీలకు దూరంగా వున్నారు మల్లాది విష్ణు. ప్రకాశం జిల్లా కొండపిలో మంత్రి సురేష్‌కి ఇలాంటి అనుభవమే ఎదురవుతోంది. కొండపి ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన సురేష్ పరిచయ కార్యక్రమానికి రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయి రెడ్డి, జూపూడి ప్రభాకర్, వేమూరు ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. కానీ జిల్లాలో కీలక నేత అయిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డితో పాటు కొండపి మాజీ ఇన్‌ఛార్జ్ మాదాసి వెంకయ్య కూడా ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.

### రాంలాలా ప్రాణ ప్రతిష్ఠకు హాజరయ్యే

## అతిథులకు బహుమతి



అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరంలో జనవరి 22న జరగనున్న రాంలాలా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి పలు ప్రత్యేక సన్నాహాలు చేస్తున్నారు. ఆ కోదండ రాముని దివ్య దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు కోట్లాది మంది భక్తులు. రామలల్లా దీక్షకు హాజరయ్యే అతిథులకు స్వాగతం పలికేందుకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తరపున సన్నాహాలు ప్రారంభించారు.

### రాజ్‌భవన్‌లో ఘనంగా

## సంక్రాంతిసంబరాలు



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ :తెలంగాణ రాజ్?భవన్?లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. గవర్నర్ తమిళసై రాజ్?భవన్ ఉద్యోగులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు వేసి, చెరుకు గడలను ఏర్పాటు చేసి అందులో పొంగల్ తయారు చేశారు. రకరకాల పూలతో ఇంటిని అందంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసిననంతరం తెలంగాణ ప్రజలకు సంక్రాంతి, పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కాంక్షించారు. ఈ సారి సంక్రాంతి వేడుకలు పూర్తైన వారం రోజులకు అయోధ్యలోని శ్రీరాముని మందిరం ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందన్నారు. అందుకే ఈ ఏడాది సంక్రాంతి ప్రత్యేకం అన్నారు. త్వరలో రామ్ మందిర్?కి సంబంధించిన తెలుగు, హిందీ పాటలను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా తన ఢిల్లీ పర్యటన గురించి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి పండుగ వేడుకల నేపథ్యంలో ఢిల్లీ వెళ్తున్నానన్నారు. ఇది రాజకీయ పరమైన పర్యటన కాదని స్పష్టం చేశారు. దీనికి కారణం గతంలో ఆమె ఢిల్లీ పర్యటించినప్పుడు లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా తమిళనాడు నుంచి పోటీ చేయనున్నట్లు వార్తలు వచ్చాయి. వాటన్నింటినీ తమిళి సై కొట్టిపరేశారు. అవన్నీ ఉత్తి వదంతులే అని వివరించారు. అలాంటివి ఏవైనా ఉంటే ముందుగానే తెలియజేస్తానన్నారు.

### అలాంటి మెసేజ్ మీకూ వచ్చిందా..?

## అయితే జాగ్రత్త

### - ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరిక



సైబర్ నేరగాళ్లు రోజుకో అవతారమెత్తి అమాయకులను మోసం చేస్తున్నారు. కొత్త తరహా పద్ధతుల్లో చీటింగ్ చేస్తున్నారు. ట్రెండ్‌కు తగ్గట్లుగా నడుచుకుంటూ అమాయకులను బుట్టలో వేసుకొని అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రస్తుతం దేశంలో అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం ట్రెండింగ్‌లో ఉంది. ఈనెల 22న రామమందిరం ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానుండగా.. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీన్ని ఆసరాగా చేసుకొని సైబర్ కేటుగాళు కొత్త మోసానికి తెరతీశారు. అయోధ్య రామ మందిరానికి వీఐపీ టికెట్లు గెలుచుకున్నారు అంటూ వాట్సాప్‌కు ఏపీకే ఫైల్ పంపుతున్నారు. దీనిపై ట్విట్టర్ వేదికగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు.

## హై లైట్స్

### టీడీపీ అధినేత చంద్రబాబును కలిసిన వైఎస్ షర్మిల..



కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల తనయుడు వైఎస్ రాజారెడ్డి వివాహం ఫిబ్రవరి 17న జరగనుంది. నిశ్చితార్థం వేడుక జనవరి 18న జరగనుంది. ఈ మేరకు వైఎస్ షర్మిల వివాహ సన్నాహాలను ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లోని పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలను పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. దీనిలో భాగంగా ఇటీవలే తన అన్న, ఏపీ సీఎం వైఎస్ జగన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గవర్నర్ తమిళిసై, మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులను ఇప్పటికే ఆహ్వానించారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును కూడా వైఎస్ షర్మిల ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన వైఎస్ షర్మిల.. కుమారుడు రాజారెడ్డి వివాహానికి రావాలంటూ ఆహ్వానించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైఎస్ షర్మిల చెప్పారు. ఈ సమావేశంలో రాజకీయాలపై చర్చించలేదన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు షర్మిల. ఇక కాంగ్రెస్ పార్టీ తనకు ఏ బాధ్యత ఇచ్చినా..క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నిర్వహిస్తానన్నారు.. షర్మిల. రాహుల్‌గాంధీని ప్రధాని చేయడం వైఎస్ఆర్ కల అని చెప్పారు.ఇదిలాఉంటే.. వైఎస్ షర్మిల కాంగ్రెస్ లో చేరిన నాటి నుంచి రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే, సీటు దక్కని వైసీపీ నేతలు షర్మిల వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో షర్మిల చంద్రబాబును కలిసి తన కొడుకు పెళ్లికి ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. గతంలో షర్మిల నారా కుటుంబానికి క్రిస్మస్ శుభాకాంక్షలు సైతం తెలిపారు. అంతేకాకుండా.. షర్మిల పలువురు ప్రతిపక్ష నేతలకు కూడా ఆహ్వానించనున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను కూడా ఆహ్వానించే అవకాశం ఉందని తెలుస్తోంది..

### సీటెట్ 2024 పరీక్ష కేంద్రాల వివరాలు వెల్లడి..

## త్వరలో అడ్మిట్‌కార్డుల జారీ

ఢిల్లీ - వాస్తవ తెలంగాణ : సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) జనవరి-2024కు సంబంధించి ఆన్‌లైన్ రాత పరీక్ష నిర్వహించే పరీక్ష కేంద్రాల వివరాలను సీబీఎస్ఈ వెల్లడించింది. సీటెట్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి పరీక్ష కేంద్రం వివరాలను తెలుసుకోవచ్చని సీబీఎస్సీ తన ప్రకటనలో తెల్పింది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష జనవరి 21న జరగనుంది.






RNI NO:TELTEL/2022/81794
వాస్తవ తెలంగాణ
తెలుగు దినపత్రిక...
VASTHAVA TELANGANA NEWS PAPER

అందరు బాగుండాలి
అందులో మనం ఉండాలి



# ఉప్పల్ మినీ శిల్పారామం లో సంక్రాంతి సంబరాలు





## -సంక్రాంతి గంగిరెద్దుల సందడి , అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

ఉప్పల్, జనవరి 13 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ మినీ శిల్పారామం లో శనివారం నుండి సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి గంగిరెద్దులు ఉప్పల్ మినీ శిల్పారామం లో సందడి చేశాయి. గంగిరెద్దుల ఆటలు సందర్శకులను ఆకట్టుకున్నవి. సందర్శకులు చిన్న పిల్లలు గంగిరెద్దులను చూసి మురిసిపోయారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వరా నృత్యానికేతన్ ప్రతిభారాజ్ గౌడ్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఏకదంతాయ, ఒకపరి ఒకపరి, కొలువై ఉన్నడేయ్, రామాయణ శబ్దం, తక్కువేమి మనకు, పంచాక్షరీ స్తుతి, నీలమేఘ , గోవిందా అంశాలను సునీతా, హేమప్రియా, క్షమంతా, దీక్షిత, ఆకాశయా, దివ్య తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

# ఉప్పల్, ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జనవరి 13 (వాస్తవ తెలంగాణ ):సంక్రాంతి పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి ఎమ్మెల్యే ఒక ప్రకటనలో శుభాకాంక్షలు చెప్పారు. ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే అభిలషించారు. పతంగులు ఎగరేసేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్లపై పరుగెత్తవద్దని,ఒక భవనంపై నుంచి వేరే భవనాలపైకి గంతులేయడం, విద్యుత్ తీగలు,స్థంభాలకు దూరంగా ఉండాలని చిన్నారులు,యువతకు హితవు పలికారు.

# విద్యా వాలంటీర్లకు జీతాల చెల్లించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, జనవరి 13 ( వాస్తవ తెలంగాణ ):చర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్లగా పని చేస్తున్న సునీత , మంజుల లకు బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా వారి జీతాలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా వాలంటీర్లకు తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జీతాలు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయురాలు శోబా రెడ్డి, విజయ్ కుమార్, గురు నందన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ బోర్డు మెంబర్ గా సుంకరి మల్లేశం





దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్: బి.ఎం.ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సుంకరి మల్లేశం రెండవసారి ఈపీఎఫ్ బోర్డు మెంబర్ గా రాష్ట్రపతి భవన్ నుండి ఉత్తర్వులు వచ్చిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు బిజెపి జిల్లా కోశాధికారి ఓక్రీడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బిఎంఎస్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పీసరి కృష్ణారెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ బి ఎం ఎస్ సెక్రటరీ రమేష్

# ఉప్పల్ నియోగికవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్




చిలుకానగర్, జనవరి 13 ( వాస్తవ తెలంగాణ ):చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు, ప్రత్యేకంగా చిల్కానగర్ డివిజన్ ప్రజలకు భోగి, మరియు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతోటి అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుతున్నట్టు తెలిపారు.

# కాప్రా డివిజన్ గాంధీ నగర్ లో ముగ్గుల సంబరాలు.. హాజరైన మందముల పరమేశ్వర్ రెడ్డి





కాప్రా , జనవరి 13 ( వాస్తవ తెలంగాణ ):సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కాప్రా డివిజన్ గాంధీ నగర్ లో ముగ్గుల సంబరాలు ఘనంగా జరిగాయి. కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి , విట్టల్ నాయక్ అద్వర్యం లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. విజేతలకు నగదు బహుమతులను పరమేశ్వర్ రెడ్డి ,స్వర్ణరాజ్ శివమణి అందచేశారు. ఈ కార్యక్రమంలో. సీతారాం రెడ్డి ,అంజి రెడ్డి ,కె నాగరాజ్ ,పెద్ది శ్రీనివాస్ ,పెద్ది నాగరాజ్ ,టిల్లు యాదవ్ ,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి రాకేష్ ,పూర్ణ యాదవ్ ,ప్రవీణ్ ,లింగం ,శివానంద్ ,కిషోర్ ,సత్యనారాయణ ,గడ్డం ప్రసాద్ ,అజీజ్ ,యాదగిరి ,పోచయ్య ,శివ ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బొంతపల్లి లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

గుమ్మడిదల మండలం బొంతపల్లి లో సంక్రాంతి ముగ్గుల పోటీలుసంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో ని బొంతపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ సభ్య ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ పోటీలో 230మంది యువతులు పాల్గొనగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించిన అంకిత, స్నేహ కుమారి, రూపలకు పట్టుచీరలను బహుకరించారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యువతకి కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సద్ది విజయ భాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి ,ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గట్టడి భద్రప్ప తదితర నాయకులు పాల్గొన్నారు

# బిజెపి నాయకులు పీసరి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో





దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్: జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని బౌరంపేటలో స్వామి వివేకానంద 161 వ జయంతి ఉత్సవాలు బిజెపి నాయకులు పీసరి కృష్ణారెడ్డిలి స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బౌరంపేట్ బిజెపి నాయకులు కార్యకర్తలుఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వివేకానంద నేటి వరకు యువతకు ఎంతో స్ఫూర్తి అంతర్జాతీయ అమెరికా చికాగో మహాసభలలో భారతదేశ ఔన్నత్యం దాతృత్వం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతులు వారిని స్ఫూర్తిగా తీసుకొని నేడు ప్రతి ఒక్కరూ గర్వంగా దేశానికి ధర్మానికి సేవ చేయాలని కోరుకుంటున్నానన్నారుఈ కార్యక్రమంలో బౌరంపేట్ బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి,ఎన్ రామచంద్రారెడ్డి,డి ప్రభాకర్ రెడ్డి డి సీతారాం రెడ్డి,నాసి శ్రీపాల్ రెడ్డి,వై శ్రీనివాస్ రెడ్డి, బాల గారి వీరేష్ కుమార్, మురళి యాదవ్, సరుగారి కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి ఎస్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు

# భోగి పండుగ శుభాకాంక్షలు

## - ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి

### భోగిమంటల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు



నెల్లూరు ( వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)బీనెల్లూరు జిల్లా, రూరల్ నియోజకవర్గ ప్రజలకు భోగి పండుగ పర్వదినం సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి భోగి శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారని అందుకే దక్షిణాయానంలో పడిన కష్టాలు, సమస్యలన్నీ భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్ధమే భోగి పండుగ విశిష్టత అని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి భోగిమంటలు వేసే కార్యక్రమంలో ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. భోగి పండుగ పర్వదినాన్ని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

# ప్రాచీన జానపద కళ నిలయం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు.





గూడూరు, వాస్తవ తెలంగాణ : గూడూరు. పడమర గూడూరు గాంధీనగర్ టేట్కో హౌస్ ప్రాంగణంలో పండరి భజన గురువు. జానపద కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు టీవీ కృష్ణ దాసు ఆధ్వర్యంలో ప్రాచీన జానపద కళలతో సంక్రాంతి సంబరాలు శనివారం వివిధ రంగాల జానపద కలల ప్రదర్శనలు ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటా సునీల్ కుమార్. దగ్గోలు సురేంద బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని కళాకారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జానపద కళావేదిక నెల్లూరు జిల్లాఅధ్యక్షకార్యదర్శులు చక్రపాణి తల్లు సీనయ్య .శ్రీహరి ప్రభాకర్. ప్రముఖ మజీషియన్ ఎన్ఆర్ కరెంట్ ప్రముఖరంగస్థలం కళాకారులు ఎండి ఖజాబురన్ హాస్య నటుడు వాకాటి మల్లికార్జున వీధి భాగవతం కళాకారులు. భజన కోలాటం కళాకారులు పాల్గొన్నారు. అగ్నిగుండ మహొత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ప్రభుత్వ అధికారులకు అయోధ్య శ్రీరాముని అక్షింతలను వితరణ చేసిన... అశోక్ సాదుల





శివ్వంపేట - వాస్తవ తెలంగాణ న్యూస్: శివ్వంపేట మండలంలోని ప్రభుత్వ అధికారులకు మరియు ప్రముఖులకు అయోధ్య శ్రీరామ స్పర్శ అక్షింతలు మరియు ఆహ్వాన పత్రికలు అలాగే రామ మందిరం చిత్ర పటంలను శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల ఎంపీడీవో భారతి ,డిఎంపీడీవో తిరుపతి రెడ్డి, శివ్వంపేట ఎస్సై రవికాంత్ రావు, మరియు ఎమ్మార్వో కార్యాలయంలోని ప్రభుత్వ అధికారులకు, ప్రభుత్వ వైద్యాధికారులకు, అలాగే భగలాముఖి శక్తిపీఠం ప్రధాన అర్చకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ గార్లకు అశోక్ సాదుల, భజరంగీ అంజి గార్లు కలిసి వితరణ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అయోధ్య శ్రీరామచంద్రుడి దీవెనలు శివ్వంపేట మండల ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆ రామయ్యను కోరుకోవడం జరిగింది.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శివ్వంపేట మండలంలోని మగ్దూంపూర్



శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :మెదక్ జిల్లా శివ్వంపేట మండలం లోని నవాబ్ పేట్ గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండల ఇంచార్జ్ అశోక్ సాదుల గారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దొంతి శాఖ అసిస్టెంట్ మేనేజర్ కునాల్, వేణు గార్లు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకాలకు మండలంలోని ప్రతి గ్రామ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం మండల ఇన్చార్జ్ అశోక్ సాదుల, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం ద్వారా గ్రామాలలోని ప్రజలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించిందని, రైతుల సంక్షేమానికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు చేయూతనిస్తున్నారని మరియు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేద ప్రజలందరికీ ఉచితంగా రేషన్ బియ్యాన్ని అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే వైద్యాధికారులు సంగీత గారు ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కూడా అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ అధికారులు మాజిద్ అలీ అగ్రిగోన్ ద్వారా రైతులు ఎలా పిచికారి చేయాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మగ్దూంపూర్ గ్రామ సర్పంచ్ అశోక్ గారు, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, వంశీకృష్ణ , ప్రజా ప్రతినిధులు, భారత్ గ్యాస్ ఏజెన్సీ హరికృష్ణ పశువుల వైద్యులు రమాదేవి, మండల వైద్యులు స్వర్ణలత, చందర్, సుగుణ , సంకల్ప యాత్ర ప్రముఖులు నారాయణ, రమేష్, స్వచ్ఛభారత్ మల్లేష్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్**



మేడ్చల్ జిల్లా (వాస్తవ తెలంగాణ): మేడ్చల్%--% మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఆనందాల సంక్రాంతి రోజున ప్రజలు చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుతూ ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్ళకు పండగ సమయానికి చేరుకొని సందడిగా మారుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయం వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు అక్కడ ఉండే సందడి ఎంతో ఆనందాన్నిస్తుందని... ధాన్యం ఇళ్ళకు రావడంతో పాటు సిరిసంపదలతో రైతులతో పాటు అందరూ జరుపుకొనే ఈ సంక్రాంతి పండగ ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొందని కలెక్టర్ గౌతమ్? పేర్కొన్నారు. గ్రామాలతో పాటు ప్రస్తుతం పట్టణాల్లో సైతం భోగి మంటలు, ముగ్గులు, గంగిరెద్దులు, హరిదాసు పాటలు, గాలిపటాల సందడితో పాటు ఇళ్ళల్లో పిండివంటలు, పశు వుల ప్రదర్శనలు సంక్రాంతి శోభను సంతరించుకొని మంచి వాతావరణంలో ప్రజలు గడుపుతారని తెలిపారు. అలాగే గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్తు వైర్లు, ఇళ్ళపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలని కలెక్టర్? ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్? గౌతమ్? భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//నర్సాపూర్ పట్టణంలోని 10,11 వార్డులలో సంక్రాంతి పండుగను సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రింగుల ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటి నిర్వహించారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. %వ%ఈ సంధ్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది మహిళలకు ఎంతో ఆనందాన్ని ఉ త్సవాన్ని ఇస్తుందని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు ముగ్గులతో పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గప్పగారి అశోక్‌గౌడ్, మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ నయిమోద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోగ శేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబాల భిక్షపతి, కౌన్సిలర్ రాంచందర్, నాయకులు జ్ఞానేశ్వర్, నాగరాజుగౌడ్, శ్రవణ్‌కుమార్, విజయ్, లక్ష్మణ్, కృష్ణ, మహిపాల్‌రెడ్డి, కృపాచారి, రవీందర్‌గుప్తా, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారుల క్యాలెండర్ ఆవిష్కరణ

## -ముఖ్యఅతిథిగా హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



పాలకుర్తి,జనవరి 13(వాస్తవ తెలంగాణ): తెలంగాణ రజక వృత్తిదారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు .శనివారం పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రైతంగ సాధ పోరాట యోధురాలు ఐలమ్మ కాంస్య విగ్రహం ఎదుట తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్. మాట్లాడుతూ గత ప్రభుత్వం రజకులను విస్మరించిందని బీసీ బందుతో మోసం చేసిందని రజకులకు డబల్ బెడ్ రూమ్ లో ప్రాధాన్యత ఇవ్వకపోగా బీసీ బంధాన్ని పెట్టిమోసం చేసిందని అందుకే తగిన గుణపాఠం ఎదురు అయిందనితెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమార్, కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, పోగు శ్రీనివాస్, సొసైటీ బ్యాంకు.మజీ చైర్మన్ కూస భాస్కర్, మాజీ సర్పంచు .భూమా రంగయ్య, పాలకుర్తి మండల రజక అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య చక్రాల రఘు,డా. లొంక మల్లేష్, , చిట్యాల వెంకన్న, జలగం కుమార్, పెనుగొండ రమేష్, గాదపాక భాస్కర్, సోమ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మంద వెంకటమ్మ అంతిమ యాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



బోడుప్పల్ (వాస్తవ తెలంగాణ): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మంద సంజీవ రెడ్డి మాతృమూర్తి మంద వెంకటమ్మ అంతిమయాత్ర లో మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

# బలిజ సంఘం రాష్ట్ర యూత్ కార్యదర్శిగా కొండ శ్రీను



పాలకుర్తి జనవరి 13(వాస్తవ తెలంగాణ):వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర యూత్ కార్యదర్శిగా జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన కొండ శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు ఆ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప సంఘం రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్ , జాతీయ కమిటీ మెంబర్ లు కోటగిరి శివప్ప,శెట్టి శివకుమార్ నియామక పత్రాన్ని శ్రీను కు అందచేశారు. ఈ సందర్భంగా కొండా శ్రీను మాట్లాడుతూ... బలిజ సామాజిక వర్గ యువత అభివృద్ధికి కృషి చేస్తానని, యువతకు విద్య ఉపాధి కల్పనకు కృషి చేస్తానన్నారు.. బలిజ కులస్తులకు జాతీయ స్థాయిలో ఓబీసీ రిజర్వేషన్ సాధన కోసం జరిగే పోరాటంలో ముందుటానని తెలిపారు.. వీరశైవ లింగాయత్ లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చుకోపోవడం వల్ల విద్య ఉపాధి అవకాశాల్లో తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యతతోనే బలిజ సామాజిక వర్గలి సమస్యలు పరిష్కారం సాధ్యమని తెలిపారు నియమానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి దినేష్ పాటిల్,రాష్ట్ర కోశాధికారి కల్లపల్లి రాచప్ప,గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు పటోళ్ల శివ చరణ్ ప్రధాన కార్యదర్శి జి రఘు,రాష్ట్ర యువజన అధ్యక్షులు పెద్దపట్ల భరత్‌లి,రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కడపల్ల సోమేశ్వర్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్, అనిల్, మహేష్ ,శివ, మణి, మధు, సతీష్, రాకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించండి-వారి సమస్యలను పరిష్కరించండి



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,నూతన సీ అండ్ ఎం.డి కి వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుని కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు.సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అనుబంధ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ.గౌస్, శనగల శ్రీనివాస్ లు సింగరేణి సి అండ్ ఎం డి బలరాం నాయక్ ను కోరారు.శనివారం రామగుండం రీజియన్ పర్యటనకు వచ్చిన నూతనంగా సి అండ్ ఎం డి గా అదనపు బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ ను వారు మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్ఛం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు సి అండ్ ఎం డి కి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు దాదాపు 30వేలకు పైగా వివిధ విభాగాల్లో పని చేస్తూ కంపెనీకి కోట్లాది రూపాయలు లాభాలు తీసుకవస్తూ సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వీరికి కనీస వేతనాలు పెంపుదల జరగక అనేక సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని వారు పేర్కొన్నారు. అలాగే గత సంవత్సరం సెప్టెంబర్ లో చేసిన అగ్రిమెంటులోని మిగిలిన అంశాలను అమలు చేయడంలో చొరవ తీసుకొని కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెమోరాడం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇట్టి వినతిపత్రం పై స్పందించిన సి అండ్ ఎం డి , కాంట్రాక్టు కార్మికులకు త్వరలో 30 లక్షల ఇన్సూరెన్స్ ను అమలు చేస్తామని, ఈఎస్ఐ అమలు కోసం కృషి జరుగుతుందని తెలిపారని , వేతనాల పెంపుదల ఇతర సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కాంట్రాక్టు కార్మికులకు మంచి భవిష్యత్తు ఇస్తామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కే.స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగ.

# సంక్రాంతికి భోగి మంటలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్:తెలుగువారు అతిపెద్ద పండుగలో సంక్రాంతి 1 ఆ రోజున ధన ధాన్యాలతో తెలుగులో కళకళలాడి. రంగవల్లులు రంగవల్లికలు గగనతలంలో గాలిపటాలు పిండి వంటలు కోడిపందాలు ఇలా చాలా వేడుకలు. అలాంటి వాటిలో ఒకటి బొమ్మల కొలువు. సంక్రాంతికి భోగి మంటలు ఎందుకు వేస్తారు అంటే. సంక్రాంతి రాగానే ముగ్గులు భోగి మంటలు., హరిదాసులు, గంగిరెద్దుల ఆటలతో సందడిగా ఉంటుంది. అలాగే మొదటి రోజు భోగి పండుగ జరుపుకుంటారు సంక్రాంతికి సూర్యుడు దక్షిణ యానం నుంచి ఉత్తర యానంలోకి ప్రవేశిస్తాడు. ఈ సమయంలో చలి ఎక్కువగా ఉంటుంది ఈ చల్లని తట్టుకునేందుకు భోగి మంటలు వేస్తారు. ఇక ఆధ్యాత్మికంగా దక్షిణ యానంలో పడిన కష్టాలను ఉత్తరాన యానంలో తొలగిపోయి సంతోషాలు నెలకోవాలని ఈ భోగి మంటలు వేస్తారు. గాలిపటాల సంధులు, పైరు పచ్చని కలలు. పిండి వంటల గుమగుమలు. నిన్నటి కంటే నేడు, నీటి కంటే రేపు, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించగలమనే భరోసా ఇవ్వగలుగుతేనే ఇంటింటా సంక్రాంతి అని నమ్ముతూ ప్రజలు ఆచరిస్తున్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా

# ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలు

## వాడవాడలా అంబరాన్ని అంటిన సంబరాలు..





భారీ కేక్ లు కట్ చేసి సంబరాలు నిర్వహించిన నాయకులు.

నెల్లూరు ( వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)బీఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు ఒక్క రోజు ముందుగానే పండుగ సంబరాలను ప్రారంభించారు. అందరి ఆత్మయ నాయకుడు, నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలను పండుగ సంబరాలతో సమానంగా అంబరాన్ని అంటించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలల్లో జన్మదినోత్సవం సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు పలు సేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు భారీ కేక్ కట్ లు అందరికి పంచిపెట్టి తమ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. చేజర్ల మండలం మాముడూరు గ్రామంలో, మండల కేంద్రమైన సంగంలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు ప్రజాప్రతినిధులు రక్తదానం చేసి తమ ప్రియతమ నాయకుడిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువజన విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే మేకపాటికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేస్తూ వచ్చారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు దర్గాలలో ఎమ్మెల్యే మేకపాటి పేరిట ప్రార్ధనలు నిర్వహించారు. ఆత్మకూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ కేక్ ను నియోజకవర్గంలోని అన్ని మంధలాల నుంచి వచ్చిన నాయకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎస్టీ కాలనీవాసులకు చీరలు పంపిణీ చేసి అనంతరం అన్నదానం నిర్వహించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన సంగంలో ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరితో కలసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం స్థానిక బీయస్ఆర్ సెంటర్ లో ఎమ్మెల్యే మేకపాటి జన్మదినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలను నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమాలకు మారుపేరుగా నిలుస్తున్న ఎమ్మెల్యే మేకపాటికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. మండల కేంద్రమైన మర్రిపాడులోని జెసీయస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 100 అడుగుల ఎత్తులో ఎయిర్ బెలూన్ ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజారిటితో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతసగరం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదినం సందర్భంగా మండల నాయకుల ఆధ్వర్యంలో కేక్ లు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటిల్లో పాల్గొన్న క్రీడాకారులు, మండల నాయకులతో కలసి ఆనందాన్ని పంచుకున్నారు. ఏఎస్ పేట మంధలంలోని పలు సచివాలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో, నెల్లూరులోని మేకపాటి కార్యాలయం వద్ద నాయకులు 100 అడుగుల ఎత్తులో ఎయిర్ బెలూన్ ఏర్పాటు చేసి ఆకాశమంత అభిమానాన్ని చాటుకున్నారు.

# ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే





పటాన్ చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రుద్రారం ప్రీమియర్ లీగ్ 4 సీజన్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రీడలతో స్నేహపూరిత వాతావరణ ఏర్పడుతుందన్నారు. అనంతరం క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధీర్ రెడ్డి ఎంపీటీసీలు రాజు హరి ప్రసాద్ రెడ్డి నాయకులు పాండు నాగరాజు నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కనుమూరు హరిచంద్రారెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

## స్టేడియంలో మహిళలకు యోగా కేంద్రం ఏర్పాటుకు కృషి





ఎమ్మెల్యే వరప్రసాద్ రావుసొంతపేరు కోసం కాదు సమాజం కోసం పనిచేయాలి : కనుమూరుపండుగలకు ముందే పండుగ వాతావరణం : డీఎస్పీఅట్టహాసంగా గూడూరులో ఎంసీఎల్ వెటరన్ క్రికెట్ పోటీలుపోటీలను తిలకిస్తున్న మాజీ ఎమ్మెల్యేమాట్లాడుతున్న కనుమూరు హరిచంద్రారెడ్డిక్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి డీఎస్పీలకు క్రీడాకారులను పరిచయం చేస్తున్న కేహెచ్ఆర్ గూడూరు , వాస్తవ తెలంగాణ.కనుమూరు హరిచంద్రారెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. శనివారం గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో కనుమూరు హరిచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి స్మారక మాస్టర్ క్రికెట్ లీగ్ 2024 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, డీఎస్పీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా, సేవా, అధ్యాత్మిక, సాంస్కృతిక రంగాలలో కనుమూరు హరిచంద్రారెడ్డి నిస్వార్ధ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పదహారేళ్లుగా వెటరన్ పోటీలను గూడూరులో సొంత నిధులతో నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. గూడూరు పట్టణం ముంపుకు గురికాకుండా ఎంపీగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జాతీయ రహదారిపై హై లెవల్ వంతెన నిర్మాణానికి 150 కోట్లు మంజూరు చేయించామని గుర్తుచేశారు. మరుగుదొడ్ల ఆవశ్యకతను గుర్తించి పట్టణంలో అధునాతన టాయిలెట్లను నిర్మించామన్నారు. రెండో పట్టణం వైపు రైల్వే టికెట్ కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. స్టేడియంలో మహిళల కోసం యోగా కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. డీఎస్పీ ఎం. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు క్రీడలకు పుట్టినిల్లు అన్నారు. హరిచంద్రారెడ్డి ట్రస్ట్ ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని హర్షణీయన్నారు. పండుగకు ముందే స్టేడియంలో క్రీడాకారులతో పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. కనుమూరు హరిచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కనుమూరు హరిచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇద్దరు స్నేహితుల ఆలోచనతో ప్రారంభైన మాస్టర్ లీగ్ పోటీలు గత పదహారేళ్లుగా ట్రస్ట్ తరపున నిర్వహిస్తున్నామన్నారు. స్టేడియంలో క్రికెట్ ఈశాన్యం వైపున అంతర్జాతీయ ప్రమాణాల మేరకు 80 యార్డ్స్ ఉండేందుకు స్థలం కేటాయించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వరప్రసాద్ రావుకు గూడూరు పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. సొంతపేరు కోసం కాకుండా సమాజ హితం కోసం పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. 15ఏళ్లపాటు క్రమం తప్పకుండా ఈ పోటీల నిర్వహిస్తుండం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలను ఆదరిస్తున్న పట్టణ ప్రజలకు, స్టేడియంను క్రీడలను అనుగుణంగా తయారు చేసిన క్రీడాకారులకు మాస్టర్ లీగ్ క్రీడాకారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్రికెట్ పోటీలను అతిధుల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, టీ. నాగేశ్వరరావు, ఆరుజట్ల కెప్టెన్లు, వెటరన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గాలిపటాలు ఎగురవేసిన వినయ్ కుమార్ ధాత్రిక, తిగుల కృష్ణ రెడ్డి,





మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని వినయ్ కుమార్ ధాత్రిక అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇవాళ తన నివాసం నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానికులు కలిసి సరదాగా గాలిపటాలు ఎగురవేశారు. గాలిపటాలు ఎగరవేసే క్రమంలో పెద్దలు యువకులు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలుగువారు అతిపెద్ద పండుగలో సంక్రాంతి, ఆ రోజున ధన ధాన్యాలతో తెలుగులో రంగవల్లులు రంగవల్లికలు గగనతలంలో గాలిపటాలు పిండి వంటలు కోడిపందాలు ఇలా చాలా వేడుకలు. అలాంటి వాటిలో ఒకటి బొమ్మల కొలువు. సంక్రాంతికి భోగి మంటలు ఎందుకు వేస్తారు అంటే. సంక్రాంతి రాగానే ముగ్గులు భోగి మంటలు., హరిదాసులు, గంగిరెద్దుల ఆటలతో సందడిగా ఉంటుంది. అలాగే మొదటి రోజు భోగి పండుగ జరుపుకుంటారు సంక్రాంతికి సూర్యుడు దక్షిణ యానం నుంచి ఉత్తర యానంలోకి ప్రవేశిస్తాడు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, అభినందన్, కృష్ణ రెడ్డి, స్వామియా రాంజన్ దాస్, శివకుమార్, వెంకట్,మైపాల్ తదితరులు పాల్గొన్నారు..

# రాజనేని సంక్రాంతి కానుక పంపిణీ చేయడం సంతోషదాయకం

-ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు







చిల్లకూరు, వాస్తవ తెలంగాణ : పేదలకు సేవ చేయడంలో తనకెంతో సంతోషంగా ఉంటుందని ఆ క్రమంలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజీనేని సంక్రాంతి కానుక లను తన చేతులుగా అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజీని శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. శనివారం చిల్లకూరు మండలంలోని చేడిమాల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేడిమాల ,పరిసరాల గ్రామాల పేదలకు ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు, శిరీష చేతుల మీదగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం పేద ప్రజలకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంక్రాంతి కానుకను అందజేయడం సంతోషంగా ఉందని, పేదలకు సాయం అందించడంలో ఉండే సంతోషం మరి ఎక్కడ ఉండదని, పేదలకు విద్యా,వైద్యం అందించేందుకు రాజనేని చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు రాజనేని పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడు, ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 30వ డివిజన్లో ముగ్గుల పోట్లకు హాజరైన తుమ్మల యుగంధర్

### సంక్రాంతి సందర్భంగా 30వ డివిజన్లో ముగ్గుల పోటీలు ముఖ్యఅతిథిలు గా తుమ్మల యుగంధర్ , సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జావీద్






ఖమ్మం - వాస్తవ తెలంగాణ : నగరంలో పంపింగ్ వెల్ రోడ్డు నందు 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్వపల్లి శివకుమార్ మరియు శ్రీమతి స్వాతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల కోసం ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తుమ్మల యుగంధర్ , సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జావీద్ లు పాల్గొని పోటీలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానోత్సవం చేశారు . అనంతరం వచ్చిన అతిథులను శాలవలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో కమర్తపు మురళి , నగర గ్రంధాలయ చైర్మన్ ఆశ్రీఫ్ , కొప్పెర సరిత , లకావత్తు సైదులు , ఉస్మాన్ , కీత శీను , కమలా , వేణు , అర్వపల్లి అశోక్ , సాయి , చల్లా శీను తదితరులు పాల్గొన్నారు .

# దేశంలో అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిన ప్రజాపంద




కూనుమంచి వాస్తవ తెలంగాణ : దేశంలో సమ నమాజం, నూతన ప్రజాస్వామిక, సోషలిస్టు రాజ్యం కావాలని ఆశయంతో పనిచేస్తున్న సిపిఐ( ఎంఎల్ )ప్రజాపంథా దేశంలోనే అతిపెద్ద విప్లవ పార్టీగా ఆవిర్భావం కాబోతున్న తరుణంలో సిపిఐ (ఎంఎల్) %= ×ూజజ జూ×(మీూ%) మరియు సిపిఐ( ఎంఎల్) ప్రజాపంథా 3 విప్లవ పార్టీల వీలీన మహాసభలు ఖమ్మం లో మార్చి మూడో తారీకున జరపతలపెట్టే భారీ బహిరంగ నభ మహానభలను జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధుడు రాయల వెంకటనారాయణ గారి భవనంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో జనరల్ బాడీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు కామ్రేడ్ కామకోటి నాగేశ్వరరావు, కామ్రేడ్ రేపాకల శివలింగం ముఖ్యఅతిథిలో పాల్గొని వారు మాట్లాడుతూ మతోన్మాదానికి, పాసిజానికి ,నిరంకుశత్వానికి, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజాపంథా పార్టీ అని లౌకిక ప్రజాస్వామిక, హక్కులకై, పౌర హక్కులకై గొంతు విప్పుతున్న పార్టీ సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా న్ని, కార్మికులు వ్యవసాయ కార్మికుల రైతుల ప్రజల దైనా దిన సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ భూమి సమస్యలపై ,నిరుద్యోగ సమస్యలపై, వ్యవసాయ కూలీల సమస్యలపై, ఆదివాసి, దళిత, వెనుకబడిన, మైనారిటీ వర్గాలపై జరిగే దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజాపంథా పార్టీ అని. మహిళలు యువకులు, విద్యార్థులు ఇతర అన్ని వర్గాల సెక్షన్ల ప్రజల పోరాటాలలో భాగస్వామ్య పనిచేస్తున్న పార్టీ సిపిఐ(ఎంఎల్ ) ప్రజాపంథా పార్టీ అని వారన్నారు.

ప్రజాస్వామిక హక్కులపై జరిగే పోరాటాల దృఢంగా నిలబడి పోరాడిందని అంతర్జాతీయంగా జరిగే దురాక్రమణాలను దారుణాలను నిరసిస్తూ పోరాడిందని. వర్తమాన భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నదని సరైన ప్రజాపంథా రూపుదిద్దుకోవటానికి మారిన పరిస్థితులను సరిగా అంతేనా వేసుకోవాలని. అభివృద్ధి చెందుతున్న దేశం పెట్టుబడుదారి విధానం అధిగమించడానికి కమ్యూనిస్టులోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉన్నదని ఆ కృషి కొనసాగింపులో భాగంగానే ఈ మూడు విప్లవ పార్టీల ఐక్యత దేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పూనుకున్నదని. మార్చి 3 2024న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను ప్రతినిధుల సభలను జయప్రదం చేయాలని కమ్మ కోమటి నాగేశ్వరరావు, రేపాకుల శివలింగం అన్నారు. 14 రాష్ట్రాలలో వివిధ స్థాయిలో పని చేస్తున్న నాయకులు కార్యకర్తలు ఈ మహాసభలకు వీలైన మహాసభలకు హాజరవుతున్నారని ఆర్థిక సహకారం సహకారాలు అందించి భారీగా తరలి వచ్చి మహా బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ సభల విజయవంతానికి మీ వంతు ఆర్థిక సహకారం అందించాలని ప్రతి సాధారణ ప్రజల నుంచి కార్మిక, రైతు, ఉద్యోగ ,వ్యాపారస్తులు తమ శక్తి మేరకు ఆర్థిక తోడ్పాటు అందించాలని వారు కోరారుఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు. పులుగుజ్జు వెంకటస్వామి. %%.నవిన్ బానోత్ శంకర్. పి ఓ డబ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకనపల్లి సరోజిని. తాత హనుమంతరావు. చామకూరి మలుసూరు. పరమేష్. నాయని రవి. పరికపల్లి సురేష్. జక్కుల హరీష్. తాత శేఖర్ . నూకల వీరబాబు. తదితరులు

# అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటి ఇంటికి పంపిణీ కార్యక్రమం.





చిల్లకూరు, వాస్తవ తెలంగాణ : శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం తూర్పు గ్రామంలో ఈరోజు అనగా తేదీ 13/ 01/ 2024 శనివారం రోజు అయోధ్య శ్రీరాముని పూజిత అక్షంతలు గ్రామంలో ఇంటింటికి ఇవ్వడం జరిగింది .సదరు కార్యక్రమంలో శ్రీమతి సిద్ధారెడ్డి ఇంద్రసేనారెడ్డి చైర్మన్ ,మరియు కార్యనిర్ణ అధికారికి నవీన్ కుమార్ , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు అదేవిధంగా గ్రామ సర్పంచి శ్రీమతి నాగమ్మ పాల్గొన్నారు.

## సంగారెడ్డి అడిషనల్ ఎస్పిని కలిసిన శివ రాథోడ్.



సంగారెడ్డి - వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డైరెక్టర్ పగడాల అశోకుని శనివారం తెలంగాణ కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ శివరాథోడ్ మర్యాదపూర్ కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని శాంతిభద్రతలపై అదనపు ఎస్పి అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట మన ఊరు మాజీ ఎంపిటిసి రవీందర్ రాథోడ్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి పట్టణ పరిశ్రమలతో జిల్లా అభివృద్ధి



సంగారెడ్డి - వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు మరియు సి ఎస్ ఆర్ నిధులు జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కంపెనీ యాక్ట్ మేరకు సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను అందించి సహకరించాలన్నారు. అలాగే పరిశ్రమంలో ఉన్నటువంటి పోలీసులు వారి వారి పర్సనల్ లో పొల్యూషన్ రాకుండా చేసుకోవాలని సూచించారు.

## సంగారెడ్డి శ్రీ రంగనాథ నికి పల్లకి సేవ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంటపురం లోని శ్రీ దివ్య క్షేత్రంలో స్థానిక ప్రధాన అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆచార సంప్రదాయ పద్ధతి ప్రకారం రంగనాథ స్వామికి కళ్యాణమండపం లోకి ఎదుర్కోలు కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. మరి కొద్ది సేపట్లో గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం నిర్వహించనున్నారు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించాలని వరదచార్యులు గారు ప్రజలకు వైకుంఠపురం లోని దివ్య క్షేత్రంలో ఏ పని చేసిన ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన విన్నవించారు.

## రామగుండము మండల అరె కుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్: పెద్దపల్లి జిల్లా,ఈరోజు స్థానిక జీఎం ఆఫీస్ మూల మలుపు వద్ద గల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద అరె కుల సంక్షేమ సంఘం రామగుండము మండల క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు ఆదర్శందే సమ్మారావు క్యాలెండరు ఆవిష్కరణ చేసి సంఘ సభ్యులను అభినందించారు అదేవిధంగా ఫిబ్రవరి పంతోమిడి న జరిగే శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలనీ తెలియ జేశారు. సంఘ సభ్యులందరు ఐకమత్యముగా ఉంది తద్వారా సంఘ బలోపేతానికి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామగుండము మండల అధ్యక్షుడు అదర్శండే మోహనరావు, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమము లో ప్రధాన కార్యదర్శి డ్యాగం చంద్రమోహన్ ,కార్యవర్గ సభ్యులు వీరన్న ,రాజేశ్వర్ రావు ,శ్రీనివాస్ శ్యామ్ రావు ,రాజు ,ఆనంద్ ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైకాని నరేష్ నిరోధ దంపతుల కుమారుడు శ్రితిక్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు బోగారం గ్రామంలోని సాయిరాం ఫంక్షన్ లో జరిగిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ హాజరై ఆశీర్వదించారు. ఈ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంగపురం ప్రవీణ్, నాయకులు ఎస్కే మోహిన్, రాపోలు, శ్రీకాంత్, బైకాని మహేష్, మల్లేష్, గజరాజు సాయి, జెల్లా శ్రీను, నేర్లకంటి సాయి, అంతటి సంపత్, జింకల ప్రవీణ్, గోగు శ్రీను, సత్తయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# చీమల రాము కుటుంబ సభ్యులను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీమల కొమురయ్య తన కొడుకు చీమల రాము గత వారం క్రితం మరణించగా శనివారం గ్రామ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డికి సమాచారం అందించారు వెంటనే అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి వచ్చే చీమల కొమురయ్య కొడుకు చీమల రాము చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రాము కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ , మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు రతన్, జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మంద వెంకటమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



బోడుప్పల్ (వాస్తవ తెలంగాణ): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి మాతృమూర్తి మంద వెంకటమ్మ గారి అంతిమయాత్ర లో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పొరేటర్ కొడె పోచయ్య కలిసి పాల్గొని వారి పార్దివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

# పలు గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు



దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ ) దేవరుప్పుల మండలంలోని రామరాజుపల్లి గ్రామంలో దాసగాని సత్యనారాయణ తల్లి, అదే గ్రామానికి చెందిన ఉప్పునూతుల నాగరాజు తండ్రి కొద్ది రోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకుని శనివారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నీర్మాల గ్రామంలో బిఆర్ఎస్ యువజన నాయకులు మెడ రాందయాకర్ తండ్రి



దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కడవెండి గ్రామంలో ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి నాన్న దుబ్బాక వెంకట్ రెడ్డి కొద్దిరోజుల క్రితం మరణించగా శనివారం వారి చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించారు. అనంతరం నమస్తే తెలంగాణ విలేకరి ఇటూరి విజయ్ కుమార్ తల్లి అనసూయ శుక్రవారం మరణించగా వారి ఇంటికి వెళ్లి మృతి చెందిన అనసూయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి

పంటపొలాల నుంచి ధాన్యం ఇంటికి చేరిన సమయంలో జరుపుకునే పండుగే సంక్రాంతి అని మేయర్ అన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు.



# ఆర్మూర్ క్షత్రియ సమాజ్ లో ముగ్గుల పోటీలు



ఆర్మూర్, జనవరి 13, వాస్తవ తెలంగాణ న్యూస్:ఆర్మూర్ పట్టణం చిన్న బజార్ లోని లక్ష్మీనారాయణ మందిర ఆవరణలో క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు హజారి మదన్ మోహన్, భారడ్ గంగా మోహన్, ముగ్గుల పోటీల కన్వీనర్ సాత్ పుతే శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ పోటీలలో క్షత్రియ సమాజానికి చెందిన వందమంది యువతులు, విద్యార్థినిలు పాల్గొని ఆకట్టుకునే విధంగా రంగురంగుల ముగ్గులు వేశారు. న్యాయ నిర్ణేతలుగా హజారి అనసూయ, భారడ్ రమాదేవి, బొచ్కర్ వీణ, షికారి కమల, చౌహన్ ప్రతిభ, డీజే సులోచన వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలు 100 ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. కౌన్సిలర్లు సంగీత ఖాందేష్, అల్జాపూర్ రేవతి లు ప్రథమ బహుమతికి రూ.3 వేలు, ద్వితీయ బహుమతి రూ.2 వేలు, తృతీయ బహుమతి వేయి రూపాయలు, కన్సోలేషన్ కింద ఇద్దరికీ రూ.500 చొప్పున నగదు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న 95 మందికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ్ ఉపాధ్యక్షులు రెడ్డి ప్రకాష్, గటడి కిషన్, జెస్సు ఆనంద్, కోశాధికారి వైద్య సంజయ్, సంయుక్త కార్యదర్శులు హజారీ రమేష్, షికారి శ్రీనివాస్, సంతని విజయ్, బారడ్ రమేష్, సభ్యులు గట్టడి సత్యనారాయణ, బొబిడే గంగా కిషన్, డీకే శ్రీహరి, ఎస్ జి రాము, జెస్సు శ్రీనివాస్, స్వామి రాజ్, చౌల్ రాజ్ కుమార్, జుగ్గే సుధీర్, దమాంకర్ శ్రీనివాస్, పోహార్ విఠోబా, మాణిక్ ప్రవీణ్, ఖోడె శ్రీనివాస్, గటడి శ్రీనివాస్, కాందేశ్ సత్యనారాయణ, హజారి సతీష్, పోహార్ నవీన్, దొండి సుఖేష్ వర్మ, సాత్ పుతే గణేష్ గౌరవ్, భారడ్ బాలాజీ, కర్తన్ నవీన్, భారడ్ రమేష్, యువజన సమాజ్ మాజీ కార్యదర్శులు విశ్వనాథ్ శ్రీను రాజేష్, సాత్ పుతే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సింధు యక్షగానం జలంధర నాటక ప్రదర్శన



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం దేవదాయ శాఖ మరియు సంస్కృతిక శాఖ వారి ఆదేశాల మేరకు గురువారం నాడు ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవస్థానం ఆవరణంలో సింధు యక్షగానం జలంధర నాటకం ప్రదర్శించారు. దేవస్థానం కమిటీ చైర్మన్ జినుకుంట్ల చంద్రయ్య, ఆలయ ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ గడ్డం నరసయ్య, బృందం గడ్డం శంకరయ్య, గడ్డం యాదయ్య, గడ్డం కాశయ్య, గడ్డం గోరయ్య, గడ్డం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# 13 జిల్లాల స్పౌజ్ బదిలీలు చేపట్టండి



**ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ రెడ్డికి వినతి**
**-పిల్లలు, కుటుంబాలతో సహా వెళ్లి తమ గోడు వెళ్లబోసుకున్న మహిళ ఉపాధ్యాయినీలు**

ఆర్మూర్ జనవరి 13, వాస్తవ తెలంగాణ న్యూస్ :గత ప్రభుత్వం తీసుకొచ్చిన అశాస్త్రీయ విధానాల వలన ఉద్యోగస్తులైన భార్య, భర్తలు వివిధ జిల్లాలకు విసిరివేయబడ్డారు.మెమో నెంబర్ 1655 ప్రకారం భార్యాభర్తలు ఒకే జిల్లాలో పనిచేయాల్సి ఉన్న 19 జిల్లాలో స్పౌజ్ బదిలీలు జరిపి 13 జిల్లాలను బ్లాక్లో ఉంచడం జరిగింది. ఈ 13 జిల్లాలలో భర్త ఒక జిల్లాలో, భార్య మరో జిల్లాలో, పిల్లలు ఒకదగ్గర, వృద్ధులైన తల్లిదండ్రులు ఇంకొక దగ్గర, దీని మూలంగా కుటుంబ వ్యవస్థచిన్నా భిన్నమైంది. రెండు సంవత్సరాల నుంచి ధర్నాలు ర్యాలీ లు పిల్లలతో సహా రోడ్డెక్కిన కూడా గత ప్రభుత్వం కనికరించలేదని,ఈ సమస్యలో ముఖ్యంగా మహిళలే 85% ఇబ్బందికి గురి అవుతున్నారు. రోజు వందల కిలోమీటర్ల ప్రయాణాలు చేయలేక, పనిచేసే చోట కుటుంబాలను విడిచి ఉండలేక, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. 2023 జనవరిలో అప్పటి ప్రభుత్వం కేవలం 615 స్పౌజ్ బదిలీలను మాత్రమే జరిపిందని ఇంకా 1500 స్పౌజ్ బదిలీలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని తమ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా స్పౌజ్ బదిలీలు జరిపించాలని బాధితులు వేడుకున్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తి చంద్రబాబు ఆశయ సాధనకు బాపట్ల ఎంపీ టికెట్ ఆశిస్తున్నా విశ్రాంత ఐఆర్ఎస్ ప్రసాదరావు





బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :బాపట్ల పార్లమెంటు నియోజకవర్గస్థాయిలో రైతుల దళితుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఎన్టీఆర్ స్ఫూర్తి చంద్రబాబు ఆశయ సాధనకై బాపట్ల పార్లమెంటు స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేయాలని పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు అన్నారు. శనివారం బాపట్ల పట్టణంలో క్రిస్టియన్ భవన్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఏర్పాటుచేసిన ప్రజాపరిచయ వేదిక పై ఆయన మాట్లాడారు. బాపట్ల పార్లమెంటు పరిధిలో బాపట్ల, రేపల్లె ,వేమూరు, చీరాల, పర్చూరు ,అద్దంకి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో ప్రజలు గుర్తెరిగిన వ్యక్తిగా వృత్తిపరంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజాసేవకు పునరంకితమవుతామన్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధానంగా మయన్మార్, ఆస్ట్రేలియా నుండి వ్యవసాయ ఉత్పత్తులు భారతదేశానికి దిగుమతి చేసుకోవడమే ప్రధాన కారణం అన్నారు. దేశంలో రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశాలంగా విస్తరించి ఉన్న సముద్ర తీరానికి అనుసంధానంగా పరిశ్రమలు నెలకొల్పి ఆర్థికంగా యువతను బలోపేతం చేసేందుకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అనేక సమస్యలతో సతమవుతవుతున్న బాపట్ల సమస్యల వాడిని పార్లమెంటు లో వినిపించేందుకు బాపట్ల ఎంపి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం చంద్రబాబు కల్పిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటులో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు నాయకులను పరిచయం చేసుకుందామని ఈ ప్రజా పరిచయ వేదికను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా జనసేన జిల్లా జనసేన పార్టీ జిల్లా సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన అంతమొందించేందుకు టిడిపి పార్టీ ఎంపీ అభ్యర్థి గా సుందర్ రావు పోటీ చేస్తే వారి విజయానికి జనసేన పూర్తి సహకారం అందిస్తుందన్నారు . తొలుత పట్టణంలో చీలు రోడ్డు సెంటర్ నుండి ఓపెన్ టాప్ జీపు పై ప్రజలకు అభివాదం చేస్తూ ప్రసాదరావు పరిచయ వేదిక ప్రాంగణానికి చేరుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ మహిళా అధ్యక్షురాలు తేళ్ల అరుణ, టిడిపి రాష్ట్ర ఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యదర్శి దేవత సుందర రావు, కోటి ఆనంద్, సంతనూతలపాడు టిడిపి నాయకులు రంప తోటి అంకారావు, కంచర్ల సతీష్, దేవరపల్లి బాబురావు, సత్తెనపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ మొక్కపాటి రామచంద్రరావు, సత్య పల్లవి, గోవిందరావు, చింతగుంపల ప్రాంత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం ప్రజానికానికి ముందుగా భోగీ, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు.



**సంక్షేమాల సంక్రాంతి.**
**సంక్షేమ ఫలాల మూట విప్పిన జగనన్న.**
**జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేదల ఇళ్లలో కొంగత్త సంక్రాంతి.**
**సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా ఆనందం.**
**ప్రతి కుటుంబానికి మూడు,నాలుగు సంక్షేమ పథకాల లబ్ది.**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ముఖ్యమంత్రి జగన్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి.నాలుగన్నరేళ్ల పాలనలో సంక్షేమ పథకాలతో సంక్రాంతి పండుగ వెల్లివిరుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో సంక్షేమ విప్లవాల పండుగ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రైతన్నకు దన్నుగా వైఎస్ఆర్ రైతు భరోసా.రైతు సంక్షేమమే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం పనిచేస్తోంది. రైతులకు రైతు భరోసా, ధరల స్థిరీకరణ నిధి లాంటి పథకాలను అమలు పరుస్తున్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా -పి ఎం కిసాన్ క్రింద పెట్టుబడి సాయం ద్వారా ఏటా రూ 13,500 అందచేస్తోంది. ఉదయగిరి నియోజకవర్గంలోని 40,460 మంది రైతులకు ఏడాదికి రూ 50 కోట్ల చొప్పున ఐదేళ్లకు కలిపి ఇప్పటివరకు రూ.266 కోట్ల మేర లబ్ది చేకూరింది. గత ఏడాది నవంబర్ మాసంలోనే రూ 16.53 కోట్ల మేర ఐదవ ఏడాది రెండవ విడత రైతు భరోసా క్రింద నియోజక వర్గములోని రైతులు లబ్ది పొందారు. గతంలో తుపాను వచ్చిన సమయంలో రూ 50 కోట్ల మేర నియోజక వర్గంలోని రైతుల కు మేకపాటి కుటుంబం కృషితో నష్టపరిహారం మంజూరు అయ్యింది. ఈ క్రాప్ లో నమోదు చేసుకున్న రైతులకు పంట రుణాలు, భీమా రిజిస్ట్రేషన్, సకాలంలో పంట రుణాలు చెల్లించిన రైతుల తరపున పూర్తి వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తూ వైఎస్ఆర్ సున్నా వడ్డీ రుణాలను ప్రభుత్వం అందచేస్తోంది. వైఎస్ఆర్ ఉచిత వ్యవసాయ విద్యుత్, వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం, వైఎస్ఆర్ జలకళ తదితర పథకాలు విప్లవాత్మక మార్పులతో రైతన్నల సంక్షేమానికి ప్రభుత్వం అనునిత్యం కృషిచేస్తోంది. కూలీలకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయి. ఉపాధి హామీ పథకం కూడా కూలీలను ఆదుకుంటోంది.అవ్వా తాతలకు ఈ నెల నుంచి రూ 3 వేలు పంపిణీ.నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అవ్వా తాతలకుజనవరి మాసం నుంచి రూ 3వేలు అందిస్తున్నారు. అవ్వా తాతల సంక్షేమమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఉదయగిరి నియోజకవర్గం లో ప్రతి నెల 1 వ తేది సూరీడు ఉదయించక ముందే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లతో పాటు, డయాలసిస్, తలసేమియా తదితర పెన్షన్లను అందిస్తూ వారికి బాసటగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సాహసోపేత నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుచున్నాయి. ప్రతి ఇంటికి మూడో, నాలుగో ప్రభుత్వ పథకాలు అందుచున్నాయి. జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుచుండడంతో పేదల ముఖాలలో సంక్రాంతి పండుగ పూట సంతోషాలు కనపడుచున్నాయి. పట్టణాలు, నగరాల నుంచి సొంతూర్లకు చేరడంతో పల్లెల్లో పండుగ సందడి నెలకొంది.పేదవాని సొంతింటి కలకు సాకారం.ఉదయగిరి నియోజకవర్గం లో 20 వేలకు పైగా పక్కా ఇళ్లు మంజూరు..100 కి పైగా జగనన్న కాలనీల నిర్మాణం. సొంతింటి కల సాకర మవుతుందనే ఉద్వేగం పేదల కళ్ళలో తొణికిసలాడుతోంది. ఇంటి పట్టా చేతికందించిన ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు వెలువెత్తుతున్నాయి. ఇది కదా నిజమైన సంక్రాంతి అంటూ ఉదయగిరి నియోజక వర్గ ప్రజానీకం మురిసిపోతోంది. ఉదయగిరి నియోజకవర్గం పేదలకు 10 వేల మందికి పైగా ఇళ్ల నిర్మాణాలు జరుగుచున్నాయి. మేకపాటి కుటుంబం కృషితో నియోజక వర్గ పరిధిలో 20 వేల పక్కా గృహాలు మంజూరు అయ్యాయి. 93 జగనన్న కాలనీలు నిర్మిత మవుచున్నాయి. ప్రతి గ్రామంలో కొత్త ఊళ్ళు నిర్మితమవుచున్నాయి.డ్వాక్రా రుణ మాఫీ అక్క చెల్లెమ్మలు హ్యాపీ.వైఎస్ఆర్ ఆసరా ద్వారానాలుగు విడతలలో పొందనున్న లబ్ది: రూ108, 97,16, 863 డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగనన్న చెప్పిన విధంగా డ్వాక్రా ఋణమాఫీని నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని చెప్పి ఇప్పటికే మూడువిడతలు అందించారు. వైఎస్ఆర్ ఆసరా క్రింద ఉదయగిరి నియోజక వర్గంలో 3851 సంఘాలకు ఇప్పటికే మూడు విడతల్లో రూ 81,84,78,479 రూపాయలను లబ్ది పొందారు. ఈ నెల 23 న నాల్గవ విడత వైఎస్ఆర్ ఆసరాను సీఎం జగన్ గారు ప్రారంభించనున్నారు.నాల్గవ విడతతో కలిపి రూ 108, 97,16, 863 లబ్ది పొందడం జరుగుతుంది.చేయూత ద్వారా.వైఎస్ఆర్ చేయూత ద్వారా 45 ఏళ్ల వయస్సు పైబడిన ఎస్ సి , ఎస్ టి , బీసీ, మైనారిటీ మహిళలకు రూ 18,750 చొప్పున నియోజక వర్గంలో మూడు విడతల్లో రూ 73 కోట్లను అందించారు. సున్నా వడ్డీ క్రింద మూడు విడతల్లో ఉదయగిరి నియోజక వర్గంలో దాదాపు 50కోట్ల కు పైగా అందించారు.ఉదయగిరి నియోజకవర్గం లో 10 వేల మంది రూ 150 చొప్పున సభ్యత్వంతో రూ 15 లక్షలు పెట్టుబడిగా జమచేసి జగనన్న మహిళా మార్ట్ ను ఏర్పాటు చేశారు. లాభాలను కూడా సంఘ సభ్యులు సమంగా పొందుతారు.పేద విద్యార్థుల చదువులకు భరోసా ఆమ్మఒడి. పేద విద్యార్థులకు వరంలా జగనన్న ఆమ్మఒడి పథకం ఉపయోగ పడుతోంది. నియోజక వర్గంలో ప్రతి ఏడాది రూ 48 కోట్ల రూపాయలకు పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు లబ్దిపొందు చున్నారు.జగనన్న విద్యా దీవెన (ఫీజు రీయంబర్స్ మెంట్),వసతి దీవెనలు ద్వారా కూడా కోట్ల రూపాయలను లబ్ది పొందుచున్నారు. కార్పోరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో నాడు నేడు క్రింద నియోజకవర్గంలో రూ 50 కోట్ల నిధులుతో అభివృద్ధి చేస్తున్నారు. నాడు నేడు తో ప్రభుత్వ ఆసుపత్రులును అభివృద్ధి చేయడం జరిగింది.ఎన్నోన్నో పథకాలుతో.వైఎస్సార్ వాహన మిత్ర, రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు కు రూ 10 వేలు,చేనేత కార్మికులకు రూ 24 వేలు సాయం అందించారు. జగనన్న తోడు క్రింద చిరువ్యాపారులకు రూ 10 వేలు వడ్డీ లేని రుణాన్ని అందించి అండగా నిలిచారు. అర్చకులు, మౌజమ్ లు, ఫాస్టర్లకు రూ 5 వేలు చొప్పున సాయం, కాపు నేస్తం,అగ్రిగోల్డ్ బాధితులకు సాయం అందించారు.అసైన్మెంట్ భూములు, ఇనాం భూములు,2003 కు ముందు డి కె టి భూములకు పట్టాలు, చుక్కల భూముల సమస్యలు ను పరిష్కరించారు. విప్లవాత్మక మార్పులుతో ఆరోగ్యశ్రీ.ఆరోగ్య శ్రీ పరిమితి రూ 25 లక్ష లకు పెంపు.డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో విప్లవాత్మక మార్పులు చేపట్టారు. వైద్యపు ఖర్చు రూ వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ క్రింద చేర్చారు. పథకం క్రింద 3257 జబ్బులకు చికిత్స/ శస్త్ర చికిత్సలు అందిస్తున్నారు. ఆరోగ్య శ్రీ పరిమితి రూ 25 లక్ష లకు పెంపు చేశారు.రాష్ట్రంలోని ఆసుపత్రులతో పాటు హైదరాబాద్, చెన్నై, బెంగళూరులోని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం వైద్యం పొందేలా విప్లవాత్మక మార్పులు చేశారు. రోగి విశ్రాంతి తీసుకునే సమయంలో జీవనోపాధికోసం వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా క్రింద రోజుకూ రూ 225 లు అందిస్తూ పేదల జీవితాలలో ఆరోగ్యపు కాంతులు నింపుచున్నారు.ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న అడుగులు. సచివాలయ వ్యవస్థ ద్వారా 1.40 లక్షల మందికి శాశ్విత ఉద్యోగాలు , వాలంటీర్లుగా 2.70 లక్షల మందిని నియమించడం, వైద్య ఆరోగ్య శాఖలో సుమారు 50 వేల ఉద్యోగాల నియామకాలు ఉద్యోగాలు కల్పించిన చరిత్ర సీఎం జగన్ కే దక్కుతుంది.ప్రభుత్వ ఉద్యోగులకు ఫిట్ మెంట్ 23 శాతం, రిటైర్మెంట్ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంపు.ఆశ వర్కర్లకు రూ 3 వేల నుంచి రూ 10 వేలకు పెంపు.అంగన్వాడీ వర్కర్లకు రూ 11,500, మినీ అంగన్వాడీ వర్కర్లుకు రూ 7 వేలు,ఆయాలకు రూ 7 వేలు,హెూమ్ గార్డులకు రూ 18 వేల వేతనాన్ని రూ 20, 250 కు పెంపు పారిశుద్ధ్యపు కార్మికులకు రూ 12 వేల నుంచి రూ 18 వేలకు పెంపు ప్రభుత్వంలో ఆర్ టి సి విలీనం ప్రభుత్వ పాఠశాలల్లోని వంట ఏజన్సీలకు గౌరవ వేతనం రూ వెయ్యి నుంచి రూ 3 వేల పెంపు సెర్ఫ్,మెప్మాలలో పనిచేస్తున్న యానిమేటర్లకు, రీసోర్స్ పర్సన్లకు రూ 10 వేల వేతనం పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులుకు వేతనం రూ 35,120 నుంచి రూ 40,270 కు పెంచుతూ నిర్ణయం. పల్లెవిస్తున్న ప్రగతి.గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు జగన్ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వ్యయ ప్రయాసలు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందిస్తున్నారు.వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటిముంగిటకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారు.గ్రామ సచివాలయాలకు కోట్లాది రూపాయలతో శాశ్విత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల రూపురేఖలును మార్చుతున్నారు.ఒకొక్క సచివాలయ భవనానికి రూ 40 లక్షలు,రైతు భరోసా కేంద్రానికి రూ 28 50 లక్షలు,విలేజ్ హెల్త్ క్లినిక్ కు రూ 18.50 లక్షల నిధులుతో నిర్మాణ పనులు ఉదయగిరి నియోజక వర్గంలో 92 గ్రామ సచివాలయాలు, 90 రైతు భరోసా కేంద్రాలు, 87 విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణాల్లో దాదాపు నిర్మాణాలు పూర్తయ్యాయి. సంక్రాంతి సరంభం ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధితో ఉదయగిరి నియోజకవర్గం లో సంక్రాంతి పండుగకు కిరాణా దుకాణాలు , వస్త్ర వ్యాపారాలు కిటకిట లాడుతున్నాయి.ప్రతి ఇంటా పిండి వంటలు ఘుమ ఘుమలాడుచున్నాయి. రంగవల్లులతో వీధులు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. ఎక్కడెక్కడున్న వారందరూ పల్లె గూటికి చేరుతున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటికే సంక్రాంతి సంబరాలు జరుగుచున్నాయి. వీధులును రంగవల్లులు మెరిపిస్తున్నాయి.మేకపాటి కుటుంబం కృషితో.అభివృద్ధి పనులతోనూతన శోభను సంతరించుకున్న ఉదయగిరి నియోజకవర్గం నియోజక వర్గంలో 6వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందించడం ఒక చరిత్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గారి కృషితో నాలుగన్నరేళ్ల పాలనా కాలంలో ఉదయగిరి నియోజక వర్గంలో 5 వేల కు పైగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందించడం ఒక చరిత్రగా నిలుస్తోంది.న జగనన్న కాలనీ ల లో 2 వేల విద్యుత్ స్తంభాలు ,70 ట్రాన్స్ ఫార్మరు లు, 1000 స్ట్రీట్ లైట్లును ఏర్పాటు చేయడం , పట్టణం లలో లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి 70 ట్రాన్స్ ఫార్మర్లు , 315 కెవి ట్రాన్స్ ఫార్మర్లు 2, సబ్ స్టేషన్ లను అప్ గ్రేడ్ చేయడం జరిగింది.

## ఘనంగా ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలు.



చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :మండల కేంద్రమైన చేజర్లలో ప్రియతమ ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.చేజర్ల మండల ప్రజా కార్యాలయంలో మండల అధ్యక్షులు తుమాటి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే మాముడూరు ఉన్నత పాఠశాలలో పార్టీ జిల్లా కార్యదర్శి బాలి రెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి విక్రమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రక్తదాన శిబిరాన్ని సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపీ నాయకులు మాజీ ఎంపీపీ అన్నలూరి శ్రీనివాసులు నాయుడు,కొమ్మి సిద్దుల నాయుడు, జిల్లా వైయస్ఆర్సిపి కార్యవర్గ సభ్యులు పోలంరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బాలగంగాధర్ రెడ్డి,ఉగ్గుముడి రఘురాం రెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు షేక్ బషీర్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచులు వెంకటేశ్వర్లు, బలరామిరెడ్డి, గుమ్మ వెంకటేశ్వర్లు, తెల్ల శేఖర్ రెడ్డి, గోనుగుంట రాంబాబు, పల్లంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రవీంద్ర నాయుడు, రామకృష్ణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, తూమాటి రాఘవరెడ్డి నాగార్జున, వర ప్రసాద్ చిత్తలూరు శ్రీనివాసులు నాయుడు, ఉప సర్పంచ్లు పుల్లయ్య, ప్రభాకర్, శ్రీను, తిరుపతి నాయుడు,వైఎస్ఆర్ సీపీ చేజర్ల మండల యువజన విభాగం అధ్యక్షులు ఆంధ్ర వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణం పల్లి లో అయోధ్య రామ మందిరం అక్షింతలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పరిధిలోని మండల పరిధిలోని కృష్ణం పల్లిలో శనివారం కల్లూరి రాజా రెడ్డి . కొండ్రెడ్డి వీరారెడ్డి. అక్కి రమణారెడ్డి. పూజర్ల వెంకట్ నారాయణ రెడ్డి . కాకర్ల మనోహరయ్య స్వామి. ఆవుల భూపతి రాజా %=ూా% . కల్లూరి సుభాష్ రెడ్డి.ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరం నుండి అక్షింతలు గడపగడపకు అందజేశారు ఈ కార్యక్రమంలో వారు రాముని యొక్క ఘనతను మానవాళికి చూపిన ఆదర్శ విలువలను తెలియజేశారు అయోధ్యలో జనవరి 22వ తేదీన జరగబోవు బాల రామ ప్రతిష్ట ను అందరూ వీక్షించాలని శ్రీరామ జయ రామ జయజయ రామ అనే మహా మంత్రాన్ని వారి చేత పలికించి గడపగడపకు చేరే విధంగా చేసి హిందువులందరూసంఘటితంగా ఉంటూ దేశ ధర్మాలని కాపాడాలని కలిసికట్టుగా ఉండాలని కోరుకుంటూ అక్షింతల విశిష్టతను తెలియజేశారు

## ఉదయగిరిలో వికసిత్ భారత సంకల్ప యాత్ర



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి పట్టణంలోని బిట్టు వన్ సచివాలయం నందు శనివారం వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు ప్రత్యేక వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఎల్ఈడి స్క్రిన్ ద్వారా పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ప్రభుత్వ శాఖల అధికారులు పథకాల గురించి వివరించారు ఎంపీడీవో ఈశ్వరమ్మ డాక్టర్ శివ కల్పన ఈవో నరసయ్య ఎంపీడీవో తోట శ్రీనివాసరావు వెలుగు ఏపీఓ ఖాజా రహమతుల్లా సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మర్రిపాడు మండల ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు



భోగిమంటలతోరాత్రి చీకట్లను
పారద్రోలుతూ మకర సంక్రాంతికి స్వాగతం
పలుకుగా ..!
ఇంట ముంగిళ్ళలో శాంతి సుమాల పరిమళంతో
రంగవల్లుల హారం మకర సంక్రాంతికి స్వాగతం
పలుకుగా సంక్రాంతి ముంగిట్లోకి వచ్చింది..!
కోడి కూతకు ముందే లేచి ముద్ద మనోహర
ముద్దుగుమ్మలు గొబ్బెమ్మలతో మకర సంక్రాంతికి
స్వాగతం పలుకగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి
వచ్చింది..!
తూర్పు తెరపై బాలభానుడు అరుదెంచక ముందే
డూ డూ బసవన్నల ఆటలతో, హరిదాసు కీర్తనలతో
మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగా సంక్రాంతి
ముంగిట్లోకి వచ్చింది..!
"అంబరాన రంగురంగుల గాలిపటాల అలలతో,
పిండి వంటల సువాసనలతో ముక్కారు పంట
సిరులు నటింట చేరగా అన్నదాతల చిరునవ్వుతో
మకర సంక్రాంతికి స్వాగతం పలకగా సంక్రాంతి
లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!?
కోడిపందాల ఎడ్ల పందాల గెలుపు ఈలలతో
మకర సంక్రాంతికి స్వాగతం పలుకగా
సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!
మన సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయం
కలకాలం నిలవాలని కోరుకుంటూ మీకు మీ
కుటుంబ సభ్యులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు.
ప్రభాకర్ మేకల
(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)
ఫోన్‌బీ9866611372.

## ఉదయగిరిలో ఎగబడుతున్న బియ్యం ధరలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఐదు నెలల క్రితం 25 కేజీల బియ్యం బస్తా 1150 రూపాయలు ఉండగా ప్రస్తుతం అదే బియ్యం బస్తా 1850 రూపాయలు కు చేరుకోవడంతో మధ్యతరగతి కుటుంబాలు దేవర ఇబ్బందులకు గురవుతున్నారు సంక్రాంతి పండుగ సందర్భంగా బస్తా బియ్యము మరింత రెక్కలు వచ్చాయని ఆందోళన చెందుతున్నారు ఏది ఏమైనా బియ్యం ధరల నియంత్రణకు సంబంధిత అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు

## ఉదయగిరిలో అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న కార్యకర్తలు ఆయా పోస్టులకు ఈనెల 19వ తేదీ 20వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ పచ్చవ లావణ్య తెలిపారు ఈనెల 19న ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం నందు 20వ తేదీ కందుకూరు ఆర్డీవో కార్యాలయం నందు ఆయా పరిధిలోని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ పత్రాలతో వెళ్లాలని సూచించారు



## ప్రతిభ కనబరిచిన 9 పాఠశాల విద్యార్థులు: అభినందించిన యజమాన్యం


B. ABHISHEK


G. RISHI


MD. AAQIB

సూర్యాపేట, జనవరి 13 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో గల జే నైన్ విద్యాసంస్థల విద్యార్థులు %శ్రీ% నందు %జీ%9 విద్యార్థుల ప్రతిభ అమోఘం వారు నిర్వహించే ఫైనల్ టెస్ట్ కు %జీ%9 విద్యార్థులు %దీ%. అభిషేక్, %+%. రిషి, మరియు%వీస%. ఆకీబ్ లు అర్హత సాధించారని %జీ%9 పాఠశాలలా డైరెక్టర్ శ్రీ వెంపటి అజయ్ కుమార్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్హత సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్లులు అభినందించారు.

## మిథున్ రెడ్డిని కలిసిన కంభం. విజయరాజు



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ : ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి.మిథున్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన చింతలపూడి నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇన్చార్జ్ కంభం విజయరాజు . ఆయన వెంట చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ జానకి రెడ్డి, చింతలపూడి జడ్పిటిసి నీరజ, జంగారెడ్డిగూడెం జడ్పిటిసి పల్నాటి.బాబ్జి, లింగపాలెం వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కొటారి మోహన్ రావు , లింగపాలెం వైస్ ఎంపీపీ మట్టా.సురేష్ తదితరులున్నారు.

## 15న పటాన్ చెరులో కైట్ ఫెస్టివల్




పటాన్ చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలో ఈ నెల 15వ తేదీన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మధ్యాహ్నం కైట్ ఫెస్టివల్ - 2024 నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎండిఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధుసూదన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్ ను ఫౌండేషన్ గౌరవ సలహాదారు పృథ్వీరాజ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఫెస్టివల్ విజయవంతం చేయాలని పట్టణ యువకులను కోరారు.

## గీతమ్ లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం







పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో శుక్రవారం 'జాతీయ 'యువజన దినోత్సవాన్ని' జరుపుకున్నారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), విద్యార్థి విభాగం చెరెవైతితో పాటు స్టూడెంట్ లైఫ్ తో కలిసి దీనిని నిర్వహించారు. స్వామి వివేకానంద ఆలోచనలు, తత్వశాస్త్రంతో యువతను ప్రేరేపించడం, యువతకు మార్గనిర్దేశక శక్తిగా పనిచేయడం చేశాభివృద్ధికి వారి ప్రయత్నాలను ప్రోత్సహించడం ఈ వేడుక లక్ష్యం, ఈ సందర్భంగా గీతం ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ భావనను పునరావిష్కరిస్తామని ప్రతిజ్ఞ చేసి, ఆ తరువాత మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డెరెక్టర్ డీసీవీఎస్ఆర్ వర్మ, గణిత విభాగాధిపతి ప్రొఫెసర్ నూదివార్ దిజా, ఎన్ఎస్ఎస్-ఎస్సీసీ సమన్వయకర్తలు డాక్టర్ పీనీ నాగేంద్రకుమార్, అజయంతో పాటు స్టూడెంట్ బెస్ట్ అధికారి జియో సిరిల్ పాడిపర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.ఆధునిక భారతదేశాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 12న జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారత ప్రభుత్వం దీనిని 1984లో అధికారికంగా ప్రకటించి, ఆ మరుసటి ఏడాది నుంచి స్వామి వివేకానంద బోధనలు, తత్వశాస్త్రంతో యువతను ప్రేరేపించడానికి దేశవ్యాప్తంగా దీనిని జరుపుతున్నారు.జాతి నిర్మాతలను రూపొందించడంపై కార్యశాలగీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హెదరాబాద్లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'రేపటి జాతి నిర్మాతలను మంచడం సివిల్ ఇంజనీరింగ్ కరికులమ్ పేశుక్రవారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ప్రస్తుత మార్కెట్ అవసరాలు, భవిష్యత్తు ధోరణులకు అనుగుణంగా పాఠ్యంశాలను రూపొందించడం, సివిల్ ఇంజనీరింగ్లో విప్రణ్యం-ఆధారిత విద్యను అందించడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు.గీతం కోడ్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామాశాస్త్రి మార్గదర్శనంలో, ప్రఖ్యాత పరిశోధన - విద్యా సంస్థల నిపుణులు ఈ వర్క్షాప్ పాల్గొన్నారు. ఎన్ఐటీ సూరత కల్కు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కబ్జా వెంకట రమణ, ఇంటీ ధార్వాడ్ సినిల్ అండ్ ఇన్ స్ట్రక్చర్ ఇంజనీరింగ్ విజిటింగ్ ప్రొఫెసర్ దేవీ జయకుమార్, ఎన్ఐటీ సూపర్కల్ పూర్వ ఆచార్యుడు డాక్టర్ ఎ.యు.దనిశంకర్ తదితర నిపుణులు తమ విలువైపై మార్గదర్శనాన్ని అందించారు.విదస్పర చర్చలు, ఆలోచనల మార్పిడికి, సివిల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ లలో నినూత్న విధానాల అన్వేషణకు వేదికగా ఈ కార్యశాల ఉపయోగపడింది. విద్య ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే కాకుండా పరిశ్రమకు అవసరమైన వెపుణ్యాలతో విద్యార్థులకు సన్నద్ధం చేసే పాఠ్యాంశాలను రూపొందించడంలో నిపుణులంతా మురుకుగా పాల్గొన్నారు. అలాగే యూపీఎస్ సీ, గేట్, ఐఈఎస్ వంటి జాతీయ పోటీ పరీక్షలను వేధించేలా విద్యార్థులను సన్నద్ధులను వేసేలా ఆయా పాఠ్యాంశాలను రూపాల దించాలని వారు సూచించారు.గీతం హెదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు ప్రాంగణాలకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు డాక్టర్ వేపూరి అఖిలేష్, డాక్టర్ డి.ముకుందరావు, డాక్టర్ శుభ జనినాష్ లు ఈ కార్యశాలలో మురుకుగా పాల్గొని, ప్రతిపాదిత పాఠ్యాంశాలను మెరుగుపరచడానికి వారి అభిప్రాయాలు, సూచనలను అందించారు.

## అయోధ్య రామ మందిరం అక్షింతల పంపిణీ





గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో శనివారం అయోధ్య రామ మందిర అక్షింతల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి గ్రామ నాయకులు రామ భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో రామనామ స్మరణతో ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు ప్రజలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతూ అక్షంతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం సభ్యులు దేవాలయ కమిటీ సభ్యులు వివిధ పార్టీ నాయకులు రామభక్తులు గ్రామ ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



జనవరి 13 కూసుమంచి వాస్తవ తెలంగాణ : నిన్న అనారోగ్య కారణంగా ఆకస్మికంగా మృతి చెందిన కరడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుండా రవీందర్ రెడ్డి భౌతికకాయం వద్ద నివాళు లు అర్పిస్తున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్,టి.పి.సి.సి సోషల్ మీడియా కన్వీనర్ బెల్లంకొండ శరత్,గుండా దామోదర్ రెడ్డి, వాచేపల్లి హన్మంతరెడ్డీ,సాజీద్ పాషా,గుండా భూపాల్ రెడ్డి,బెల్లంకొండ కిరణ్,షేక్ నాగుల్ మీరా,బానోత్ సైదా,గుండా బుచ్చిరెడ్డి,రేలా ప్రదీప్ రెడ్డి,దామల్ల పాపారావ్ తదితరులు రవీందర్ రెడ్డి భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ.



గూడూరు, వాస్తవ తెలంగాణ: గూడూరు పట్టణ పరిధిలోని పోటుపాలెం గిరిజన కాలనీ లోని వృద్ధులకు సమైక్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమైక్యాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చీమల శ్రీనివాసులు మాట్లాడుతూ పేదలకు అవసరమైన సేవా కార్యక్రమాలు చేసేందుకు సమైక్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తమ వంతు సాయం అందిస్తుందని తెలిపారు. సమైక్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేసే సేవా కార్యక్రమంలో భాగంగా చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ముందుగా 50 మంది గిరిజనలకు దుప్పట్ల పంపిణీ పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టామన్నారు.. రాబోయే కాలంలో అనేక సేవా కార్యక్రమాలుచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమైక్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పారీ భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు

## విజయ ప్రస్థాన వీడియోని ఆవిష్కరించిన దయాకర్ రెడ్డి



**పొంగులేటి విజయ ప్రస్థాన వత్యేక వీడియోను ఆవిష్కరించిన దయాకర్ రెడ్డి**

ఖమ్మం జనవరి 13 వాస్తవ తెలంగాణ : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజకీయ ప్రస్థానంపై రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ' శీనన్న శపథం' శీర్షికతో రూపొందించిన ప్రత్యేక వీడియోను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం జనం మధ్య ఉండే పొంగులేటిపై కొన్నేళ్లుగా జరిగిన రాజకీయ కుట్రలు, వాటిని ఆయన అధిగమించి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన తీరును మెండెం కిరణ్ కుమార్ చక్కగా విశ్లేషించి చూపారని అభినందించారు. శీనన్నను అభిమానించే ప్రతి ఒక్కరూ మెచ్చేలా ఈ వీడియో ఉందని పేర్కొన్నారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA**,H.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850